# జగన్నాథుని రథచక్రాలు

**కథానిక**

— బి. సాయిప్రభ

గూడెం వాతావరణం అంతా హడావిడిగా ఉంది. అక్కడ నివసించేది అందరూ కూలీనాలీ చేసుకునే పాటక జనమే గూడెం మధ్యగా ఓ వేపచెట్టు ఉంది. ఆ చెట్టు కింద ఉన్న గట్టుమీద కుంటి కోటిగాడూ, ముసలి అవ్వా, గుడ్డి రామదాసూ ఉంటారుఎప్పుడూ. ఇవాళ అక్కడేదో మీటింగు ఉందని వాళ్ళని అక్కడి నుండి తరిమేసారు

వేపచెట్టు కింద పందిరేసారు. రంగు కాగితాల్తో తోరణాలు కట్టారు. మైకు పెట్టారు.

ఈ తతంగమంతా చూస్తూ. కుతూహలంగా అడిగింది అవ్వ "ఏటిరా! కోటిగా! ఏటి సేస్తారేటి ఈడ?"

"ఎన్నికలొస్తన్నాయి గందా? పచ్చ జెండా పార్టీ వోళ్ళు మీటింగెడతారంటనే అవ్వా" కుంటి కోటిగాడు చెప్పాడు,

అవ్వ మొహం చిట్లించింది, "ఎన్నికలంటే ఏటిరా?"

"అదేనెసే! మన రంగడు పుట్టినప్పుడు మనూర్లో జెండా ఒకి వాడికి నిన్న రిచ్చా బండిలో కూకోబెట్టి తీసికెళ్ళి కాగితం ముక్కమీన ముద్దరేయించి పెట్టిలో వేయించినారే! మన నాయుడు గారు పదిరూపాయలు ఇచ్చినారు గందా! అయి మళ్ళా ఒచ్చినాయంట అందుకే పచ్చ జెండా వోళ్ళు మీటింగు ఎడతారంట"

"ఓరినీ పదిరూపాయల పందగా! మరి గట్టయితే ఇంతా ఈమట్టికి రూకలివ్వలేదేందిరా?"

కోటిగాడు సమాధానం చెప్పేలోగానే మీటింగు వోళ్ళొచ్చేశారు. అందరి చేతిలోనూ పచ్చ జెండా లున్నాయి.

"పచ్చ జెండాకే మీ ఓటు ముద్ర వేయండి. పచ్చ జెండాని గెలిపించండి. పచ్చ జెండాకీ జై" అందరూ అరుస్తున్నారు.

మీటింగు మొదలయింది.

"సోదరులారా! మనం ఇప్పుడు చాలా క్లిష్ట పరిస్థితుల్లో ఉన్నాం. ధరలు ఆకాశానంటుతున్నాయి. అందరికీ సరయిన తిండి లేదు. బట్టలేదు. ఉంటానికి ఇళ్ళు లేవు. ఈ కనీసపు అవసరాలు తీరాలంటే మా పార్టీకే మీ ఓటువేయండి. ఇన్నాళ్ళూ మీరు చీకటిలో బతికారు. ప్రాథమిక హక్కులకి కూడా పోరాడవలసి వస్తోంది. స్వేచ్ఛగా గాలి పీల్చటానికి కూడా ఆలోచించే గతిపట్టింది. స్వతంత్రంగా మాట్లాడే హక్కుని కూడా దోచేసిన ఈపార్టీని దించెయ్యండి. సింహాసనం మీద స్థానం పటిష్టం చేసుకుంటోందే తప్ప ప్రజల కనీసపు అవస

రాలు కూడా ఇప్పటి అధికారవర్గం వారు చూడటం లేదు. ఇన్నేళ్ళు పరిపాలించినా మనిషికి కావల్సిన పట్టెడన్నం, బెత్తెడు గుడ్డా, జానెడు కొంపా ఇవ్వలేని ఈ ప్రభుత్వం మీద మీరు ఇంకా నమ్మకం పెట్టుకోవద్దు మీ భావ్యత తెలుసుకుని ఓటువేయండి. మీ ఓటు దుర్వినియోగం చేసుకోవద్దు, మీ ఓటు మీదే మీ జీవితపు నిశ్చింత ఆధారపడిఉంది. అందుచేత ఇప్పటికయినా మీరు కళ్ళు తెరవండి. మాకు ఓటు వెయ్యండి, పచ్చ జెండాని గెలిపించండి"

"బాబూ! మీకు ఓటేస్తే కిలో బియ్యం రూపాయి కిప్పిస్తారా? "-ముందు వరసలో కూర్చున్న కోటిగాడు అడిగాడు. "ఓ! తప్పకుండా! మీరు ముందు మమ్మల్ని గెలిపించండి. మీ ఓటు మాపార్టీ కెయ్యండి."

"బాబూ! కిరసనూనె చౌగ్గా పోయిస్తారా? గుడిసెలో దీపమెట్టుకోవడానికి?" అవ్వ అడిగింది. ఎన్నాళ్ళ నుంచో తన గుడిసెలో దీపం వెలిగించుకోవాలని అవ్వ కోరిక.

"ఓ అలాగే! ముందు మాకు ఓటెయ్యండి"

మిగతా వాళ్ళకి కూడా ఉత్సాహం వచ్చింది "బాబూ మా గూడెంలో ఎలక్ట్రీ దీపం లేదు ఎట్టించండి బాబూ!" "బాబూ నీటి చుక్క కోసం రెండు మైళ్ళు పోతున్నాం మా గూడెంలో నీళ్ళ పంపు ఏయించండి."

తలొకటి అడగడం మొదలెట్టే సరికి మీటింగ్ చెప్పేవాడు కంగారు పడ్డాడు, "అలాగే ముందు మాకు ఓటెయ్యండి" అని చెప్పి వేదిక దిగిపోయాడు.

కొంచెం సేపున్నాక ఇంకో పార్టీ వాళ్ళొచ్చారు. వాళ్ళ గుర్తు తెల్లజెండా. వాళ్ళూ మీటింగ్ చెప్పారు, సోదరులారా ఎన్నో సంవత్సరాలనుంచి దేశం పాలిస్తూ స్థిరపడిన పార్టీ మాది. మావన్నీ స్థిరమైన నిర్ణయాలు స్వచ్ఛమైన ఆశయాలు. దేశంకోసం ఎంతోమంది మా పార్టీవాళ్ళు త్యాగంచేసి అమూల్యమైన సేవచేశారు, చేస్తున్నారు. స్వసుఖాలను వదలుకుని ప్రజలకోసం జీవిస్తున్న మాకు ఓటువేసి మా పార్టీని గెలిపించండి. స్థిరమైన నిర్ణయాలు, అభిప్రాయాలూ లేని పార్టీలని నమ్మకండి. సమైక్యతలేని ఏపార్టీకూడా ప్రజలబాగోగులు చూడటానికి బలహీనమైనవి. అందేత ప్రజలారా! ప్రజల అవసరాలు మాకు తెలుసు, మేము ప్రజల కోసమే జీవిస్తున్నాం. మాపార్టీ సుస్థిరమైనది మీ ఓటు మాకే వేసి గెలిపించ ప్రార్థన. తెల్ల జెండాకే మీ ఓటు."

రోజూ ఒక పార్టీతర్వాత మరొక పార్టీవచ్చి మీటింగులు చెపుతున్నారు.

ఎన్నికలు జరిగాయి. పచ్చజెండాల వాళ్ళు గెలిచారు.

గెలిచిన ఉత్సాహంతో పచ్చజెండాల వాళ్ళు ఉత్సవాలు జరుపుకున్నారు.

రోజులు గడుస్తున్నాయి. దేశమంతా మార్పుకోసం ఎదురుచూస్తోంది. ప్రజల జీవితంలో పచ్చజెండాల వాళ్ళు తెచ్చే 'బాగుని' చూద్దామని రోజూ సూర్యుడు ఉత్సాహంగా ఉదయిస్తూ, నిరాశతో మళ్ళీ కుంగిపోతున్నాడు.

గూడెంలో ఎలక్ట్రిక్ పోల్ వెలిసింది. నీటిపంపుల కోసం గోతులు తవ్వారు. వెలగబోయే దీపం కోసం, రా బో యే పంపుల నీళ్ళకోసం, గూడెం ప్రజలు ఎదురు చూస్తూనే ఉన్నారు.

ఆకలితో డొక్క మాడుతున్న అవ్వ ఒకసారి అరచేత్తో పొట్టమీద రాసుకుంది.

ఏ జెండావోళ్ళు గెలిసినా ఏ పారిటీ వోళ్ళు రాజ్యాన కొచ్చినా తను అడు క్కోక తప్పదని మరోసారి ఋ జు వు చేసుకుంది నిండా నూరేళ్ళు నిం డి న ముసలి అవ్వ చట్టితీసుకుని పచ్చ జెండా వాళ్ళు తమకి రూపాయికివ్వబోయే కిలో బియ్యం గురించీ, చవగ్గా కిరసనూనె తమకందరికీ ఇస్తే, తన చీకటి గుడిసెలో తను రోజూ వెలిగించబోయే దీ ప ం గురించీ, తమ గూ డెం లో రాబోయే పంపునీళ్ళ గురించీ, వెలగబోయే ఎల క్ట్రిక్ దీపం గురించీ కలలుకంటూ పిడి కెడు అన్నం కోసం ఓ ఇ టిముందు నిలబడింది అవ్వ.

ఎక్కడినుంచో పాట వినిపిస్తుంది.

"పతితులార! భ్రష్టులార! దగాపడిన తమ్ములార! ఏడవకండేడవకండి ... వస్తున్నాయొస్తున్నాయి. జగన్నాధుని రథ చక్రాలొస్తున్నా యొస్తున్నాయి ...

---

# శివ నేత్రం

భీకరతర
ఘోరారణ్యం
చిక్కదార్లు
చిదుముడులా...
(అయితేనేం)
ఆ సరిహద్దున
మంత్ర గత్తె
ఎర్ర చూపు పహారా ....
ఈవలొద్దు
"రాచ" పుండు
దొలేచేసిన... సహారా ...
[అయితేనేం]
దిక్కు లేని
ధాత్రిమేయు చీకటి పొద కోణంలో ....
రాజుతూన్న
వెలుగు మంట....
వినిపించే
భూరాధ్వని
శివనేత్రం... కార్చిచ్చా
ఈ గాడ్పులు
ఆ ఊర్పులు
కనలి కనలి కాల్చేయును...
మసలి మసలి పేల్చేయును...

— నీ హారిక